APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

## పత్రికాప్రకటన

# భారీగా తగ్గిన విద్యుత్ ఉత్పత్తి

## కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ నిలిపివేత

విశాఖపట్నం,మార్చి 24: ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని కొన్ని ప్రాంతాలల్లో అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ నిలిపివేయబడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పాదన కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడడంతో విద్యుత్ సరఫరాకు డిమాండ్‌కు మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడిందని ఆ ప్రకటనలో సంస్థ పేర్కొంది. ఈమేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయం ఒక గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదలచేసింది. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం,రాజమండ్రి,ఏలూరు ఆపరేషన్ సర్కిళ్ళపరిధిలో పగటిపూట రెండు నుంచి మూడు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే విద్యుత్ నిలిపివేయబడుతుందని డిమాండ్‌కు తగ్గ విద్యుత్ ఉత్పత్తి లేనప్పుడు మాత్రమే మండలకేంద్రాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో విద్యుత్ నిలిపివేయబడుతుందని సంస్థ తెలియజేసింది. ఈ పరిస్థితి రానున్న రెండు రోజులువరకు ఉండవచ్చని పేర్కొంది. రాష్ట్రంలోని ఏపీ జెన్‌కో, మరికొన్ని ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడడం వల్ల రాష్ట్రంలో మెత్తం 870 మెగా వాట్లు విద్యుత్ సరఫరానిలిచిపోయిందని తెలిపారు. రానున్న రెండు రోజులలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఏపీ ట్రాన్స్‌కోనుంచి ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పాదన తగ్గిందని దానితో విద్యుత్ సరఫరా నిలిపివేత అనివార్యమౌతోందని ప్రసుత్తం కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితగ్గిందని,రామగుండం విద్యుత్ ఉత్పత్తికేంద్రంలో 250 మెగా వాట్లు,ఎన్‌టిపిసిలో 500 మెగావాట్లు, విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని తెలియజేశారు.

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాలకు 1600 మెగావాట్లు విద్యుత్ అవసరం కాగా ప్రస్తుతం డిమాండ్ 1735 మెగావాట్లకు చేరుకుందని తెలిపారు. సంస్థకు ప్రస్తుతం సుమారు 200 మెగావాట్లు విద్యుత్ కొరత ఏర్పడినందువలన సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో అవసరానుగుణంగా గంట నుంచి రెండుగంటల పాటు విద్యుత్ నిలిపివేయాల్సి వస్తుందని కంపెనీ తెలియజేసింది. వినియోగదారులకు కలుగుతున్న అంతరాయానికి,అసౌకర్యానికి చింతిస్తున్నట్టు, ఈ సమయంలో విద్యుత్ వినియోగదారులు ఏపీఈపీడీసీఎల్‌కు సహకరించాల్సిందిగా సంస్థ కోరింది..

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam,Vizianagaram,Srikakulam,
East Godavari,West Godavari Districts.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:24-03-11